క్లుప్తంగా

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి



చావలి(వేమూరు): ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ప్రజలు పూర్తిగా సహకరించాలని ఎస్‌ఐ రాజశేఖర్ కోరారు. వేమూరు మండలంలోని చావలి, పెరవలి, పెరవలిపాలెం, జంపని గ్రామాల్లో పోలీసులు పర్యటించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 13న నిర్వహించే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు బలగాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వివిధ పార్టీల నాయకులు పోలింగ్ బూత్‌ల వద్ద గొడవలు పడితే వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పోలీసు బలగాలు పాల్గొన్నాయి.

దళిత పక్షపాతి సీఎం వైఎస్ జగన్

వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి తెన్నేటి కిషోర్

బాపట్లటౌన్: దళితుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి తెన్నేటి కిషోర్ తెలిపారు. పట్టణంలోని ఎంపీ నందిగం సురేష్ కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించారన్నారు. దళిత మహిళ అయిన తానేటి వనితను రాష్ట్ర హోంమంత్రిగా చేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. వీటితో పాటు చట్టసభల్లో 50 శాతం బడుగు, బలహీన వర్గాలకు కేటాయిస్తున్నారన్నారు.

మహిళలపై దాడులు అమానవీయం

భట్టిప్రోలు: చంద్రబాబు ఓటమి భయంతో మహిళలపై సైతం దాడులు చేయించడం శోచనీయమని వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా భట్టిప్రోలు మండల కన్వీనర్ రెబ్బా మున్ని పేర్కొన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ఓటమి భయంతో ఉన్మాదిలా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. మాచర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే సతీమణి రమాదేవి, మాజీ ఎంపీపీ చాడేశ్వరి, గోపాలపురం నియోజకవర్గంలో హోం మంత్రి తానేటి వనిత, విజయవాడలో మహిళలపై టీడీపీ నేత బోండా ఉమ అనుచరులు దాడిచేయడం క్రూరమైన చర్యగా అభివర్ణించారు. ఇవన్నీ చూస్తుంటే చంద్రబాబులో ఉన్న రాక్షసత్వం బయట పడుతున్నట్లు అనిపిస్తోందన్నారు. ఇటువంటి దాడులు హేయమని అన్నారు.

ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

చెరుకుపల్లి: ఐటిఐలో ప్రవేశం కొరకు ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని టీఆర్‌సీ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ ఆర్ శ్యామ్ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరమునకు రెండు సంవత్సరముల కోర్సులు ఎలక్ట్రికల్-40, ఫిట్టర్-60, మోటర్ మెకానిక్-24, డ్రాఫ్ట్‌మెన్ సివిల్-24 మరియు ఒక సంవత్సరం కోర్సు మెకానిక్ డీజిల్-48 సీట్లకు ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.మరిన్ని వివరాల కోసం 7702400570, 9398650408 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపునకు పాస్టర్లు సహకరించాలి



వేమూరు: ఏపీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సుపరిపాలన అందించడం జరిగిందని సీఎం జగన్ మేనత్త వైఎస్ విమలారెడ్డి అన్నారు. వేమూరు నియోజకవర్గానికి చెందిన పాస్టర్లుకు పెదరావూరులోని పద్మావతి కల్యాణ మండపంలో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి వైఎస్ విమలారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏసు ప్రభువు పట్ల పూర్తి విశ్వాసంతో నడుచుకోవడం జరుగుతుందని ఆమె చెప్పారు. అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మంచి పరిపాలన అందించడం జరిగిందన్నారు. పాస్టర్ల సహకారంతో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ఆమె కోరారు. ఆయన ముఖ్యమంత్రి పదవి చేపట్టిన వెంటనే పాస్టర్లకు గౌరవ వేతనం అందించడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్, వేమూరు నియోజక వర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు గెలుపు కోసం పాస్టర్లు ప్రార్థన చేయాలని ఆమె సూచించారు. ప్రకాశం జిల్లా నుంచి వచ్చిన వరికూటి అశోక్‌బాబు నియోజకవర్గంలోని ప్రజలకు మంచి సేవలు అందించడం జరుగుతుందని ఆమె చెప్పారు. ప్రజలకు మేలు చేసే వ్యక్తిని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు, వరికూటి లక్ష్మీ, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సతీమణి బేబీ లత, మనోరంజన్, ఫాదర్ బాల, బిషప్ కత్తెర సుధీర్, పాస్టర్ జయరాజ్, పాస్టర్లు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వం..పేదల పక్షం

- చంద్రబాబుకు ఓటేస్తే మరోసారి మోసపోయినట్లే
- వేమూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు
- కొల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం



దోనేపూడి శివారు అలపాటినగరంలో చిన్నారిని ఎత్తుకుని ప్రచారం చేస్తున్న అశోక్‌బాబు



అలపాటినగరంలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని మహిళలను అభ్యర్థిస్తున్న అశోక్‌బాబు

కొల్లూరు : ఉరకలెత్తే ఉత్సాహం.. ఉప్పొంగుతున్న ప్రజాభిమానం నడుమ ఫ్యాన్ స్పీడ్‌కు తగ్గట్లు వేమూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. గురువారం మండలంలోని అలపాటినగరం, దోనేపూడి, మగ్గాలపాలెం, కోటిపల్లి, చినపులివర్రు, తాడిగిరిపాడు, రావికంపాడు గ్రామాల్లో తరలివచ్చిన అభిమానులు, వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సాయంత్రం నుంచి ప్రారంభమైన ప్రచారం పర్వంలో రాత్రి ముగింపు వరకు ప్రజలు హారతులు పడుతూ, సాదర స్వాగతాలు పలుకుతూ వైఎస్సార్ సీపీపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఎన్నికల ప్రచార పర్వంలో భాగంగా తమ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబుకు తామంతా జగనన్న ప్రభుత్వం వెంటే అన్న భరోసా కల్పిస్తూ మహిళలు వీధుల్లోకి తరలి వచ్చి తమ మద్దతును బాహాటంగా వెల్లడిస్తూ తమ ఆశీర్వచనాలు అందజేశారు. గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలను పలువురు ఆయన దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఆయన సార్వత్రిక ఎన్నికల అనంతరం ప్రజలందరి మద్దతుతో తిరిగి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

పేద వర్గాల అభివృద్ధిని ఓర్వలేని చంద్రబాబు మాయ మాటలను ప్రజలెవ్వరూ నమ్మి మోసపోవద్దని, ఒకవేళ చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మి వారికి ఓటేస్తే పథకాలు అమలు హుళ్లక్కేనని వేమూరు అశోక్‌బాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా దోనేపూడి శివారు అలపాటి నగరంలో ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల ఆర్థిక అభివృద్ధికి, వారి స్థితిగతులు మెరుగుపడేందుకు పాటు పడుతున్న జగనన్న ప్రభుత్వానికి తిరిగి మద్దతిస్తే ప్రతి కుటుంబానికి మరింత మేలు చేకూరుతుందన్నారు. చంద్రబాబు గతంలో హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి అధికారాన్ని అనుభవించి పబ్బం గడుపుకున్నట్లే, తిరిగి ప్రజలను మోసం చేసేందుకు ఇతర రాజకీయ పార్టీలను కూడగట్టుకుని మోసపూరిత హామీలను గుప్పిస్తున్నారన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి తాను పేద వర్గాల అభివృద్ధి కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను నమ్ముకుని మొక్కవోని ధైర్యంతో పెత్తందార్లపై ప్రజల మద్దతు కూడగట్టుకుని ప్రజాక్షేత్రంలో ఒంటరి పోరు చేస్తున్నారన్నారు. ప్రజల బాగు కోసం తాపత్రయపడుతున్న జగనన్న తిరిగి అధికారంలోకి వస్తే ఆర్థికంగా వెనుకబడిన అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్న విషయాన్ని గ్రహించి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను, బాపట్ల ఎంపీ నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు మోదుగుల బసవపున్నారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సూర్యదేవర రామకృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ అయిల సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు ఇంటూరి ప్రవీణ్, బుల్లా నవరత్నం, అమిరిశెట్టి శ్రీధర్, సర్పంచ్‌లు గౌతమి, వెంకట్రావు, వెంకటేశ్వరరావు, దోనేపూడి సొసైటీ బ్యాంక్ చైర్మన్ నిమ్మగడ్డ శివయ్య, మాజీ ఎంపీపీ పెరికల పద్మారావు, మండల ఎన్నికల పరిశీలకులు గాజుల మోహన్, వైఎస్సార్ సీపీ నాయకులు వెనిగళ్ల శ్రీనివాసరావు, కనపర్తి మోహన్‌రావు, దున్న వెంకయ్య, మాతంగి రత్నాకర్, చాట్రగడ్డ రామకృష్ణ, గుర్రం వీరరాఘవయ్య, గరిక రమేష్, పిల్లి బుజ్జి, కూడిపూడి మోషే, చిలకా ప్రకాశం, ఆళ్లమూడి మధు, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచార పర్వం

జోరందుకున్న ఎన్నికల ప్రచారం



అమృతలూరులో ప్రచారం



అద్దేపల్లిలో కరపత్రాల పంపిణీ



పెదపులివర్రు ప్రచారంలో ఎంపీపీ లలిత కుమారి

గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకుల ఇంటింటి ప్రచారం

భట్టిప్రోలు: వేమూరు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం విస్తృతంగా సాగుతోంది. మండల కేంద్రమైన భట్టిప్రోలుతో పాటు గ్రామాల్లో కార్యకర్తలతో కలసి నాయకులు ఇంటింటికి వెళ్లి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వరికూటి అశోక్‌బాబు, నందిగం సురేష్‌లను గెలిపించాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. వైఎస్సార్ సీపీలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విన్నవిస్తున్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరో మారు ఆశీర్వదించాలని అభ్యర్థిస్తున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, ఇమామ్ హుస్సేన్, డాక్టర్ చిలుమూరి రామోహన్ రావు, ప్రశాంత్, వేల్పూరి చిన్నారి, మేడూరి వీరయ్య, తలకొల యలమంద, జంపా రమేష్, వేల్పూరి నాగేశ్వరరావు, దావూరి నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బండ్లమ్మ వారి తిరునాళ్లకు ముమ్మర ఏర్పాట్లు

- మే 15న ప్రారంభం కానున్న వార్షిక తిరునాళ్ల
- 18న అమ్మవారిని ఆభరణములతో అలంకరణ
- నలుమూలల నుంచి రానున్న భక్త జనం



బండ్లమ్మ వారి దేవాలయం



ఆభరణాల అలంకరణలో అమ్మవారు

చందోలు(పిట్టలవానిపాలెం): బండ్లమ్మవారి తిరునాళ్ల మే15 నుంచి 18 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి తెలిపారు. పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో బగళాముఖి అమ్మవారు వెలిశారు. క్రీ.శ 11వ శతాబ్ది నందు చందోలు ప్రాంతాన్ని పాలిస్తున్న చోళరాజు ఈ ప్రాంతంలో శైవలాయాలను నిర్మించతల పెట్టారు. బండ్లతో నిండుగా రాళ్లను తెప్పించి శివాలయం నిర్మించాలని నిర్ణయించారు. అయితే ప్రస్తుతం అమ్మవారు దేవాలయం ఉన్న చోటకు బండ్లు రావటంతో నిలిచిపోవటం జరిగింది. దీంతో పండితులను పిలిపించి బండ్లు ఆగిపోవటానికి కారణం తెలపాలని అడుగగా బండ్లు ఆగిన ప్రాంతంలో గ్రామాన్ని రక్షించే గ్రామదేవత కొలువై ఉందని, ఆ దేవతకు దేవాలయాన్ని ఏర్పాటు చేయాలని చోళరాజుకు వివరించారు. దేవాలయాన్ని నిర్మిస్తున్న సమయంలో అక్కడ జగన్మాత విగ్రహ రూపమున దర్శనమిచ్చినదని స్థల పురాణం చెబుతుంది. అమ్మ విగ్రహమునకై తవ్వకము జరిపిన కందకమున జలము ప్రవించగా రాజు దానికొక బావిగా కట్టించారు. ఆ బావి బండ్లమ్మబావిగా ప్రసిద్ధిచెందింది. అదే బావిలో విగ్రహం లభించింది. ఒక సమయాన కొందరు వ్యాపారులు ఈ దారి వెంట సరుకులు నిండిన బండ్లతో వ్యాపారమునకై వెళ్ళుచుండగా వారి బండ్లపై నిండు 'జవ్వని'గా అమ్మ సాక్షాత్కరించటంతో బండ్లమ్మ అమ్మవారిగా ప్రసిద్ధి చెందటం జరిగింది. 2002వ సంవత్సరంలో బండ్లమ్మ దేవాలయ ముఖమండప నిర్మాణం కొరకు పునాదులు తవ్వుతుండగా 1.467కేజీల అమ్మవారి బంగారు నగలు లభ్యమయ్యాయి. లభ్యమైన ఆభరణాల్లో అమ్మవారి వడ్డాణం, కమ్మలు, చెవిదిద్దులు, హారం, ముక్కుపుడక, మంగళసూత్రాలు, కనుబొమ్మలు ఉన్నాయి. అప్పట్లో ఈ విషయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ నగలు అమ్మవారికి చెందాలని భక్తులు, ప్రభుత్వానికి చెందాలని పురావస్తువారి మధ్య వాదనలు తలెత్తాయి.ఈ వివాదం కోర్టుకెళ్లింది. బంగారు నగలను అప్పట్లో కోర్టు ఆదేశాల మేరకు రెవిన్యూ, పోలీసుశాఖ, దేవాదాయశాఖ, పంచాయతీ, గ్రామస్తులు, భక్తులంతా కలసి చందోలు భారతీయ స్టేట్ బ్యాంకులో భద్రపరచడం జరిగింది. ప్రతి సంవత్సరం నిర్వహించే బండ్లమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాలలో ఒకరోజున కోర్టువారి అనుమతితో రెవిన్యూ, పోలీస్, దేవదాయశాఖల ఆధ్వర్యంలో భక్తులు, గ్రామ ప్రజల సమక్షంలో బ్యాంకులోని నగలను తీసుకువచ్చి అమ్మవారికి అలంకరించడం జరుగుతుంది.

అమ్మవారి తిరునాళ్లకు పూర్తయిన ఏర్పాట్లు

మే 15 నుంచి మే 19వ తేదీ వరకు తిరునాళ్ల నిర్వహిస్తున్నారు. 15న అఖండ జ్యోతితో తిరునాళ్ల ప్రారంభించి మే 18న త్రవ్వకాలలో లభించిన బంగారు అభరణాలతో అమ్మవారికి అలంకరించి సాయంత్రానికి మరల బ్యాంకులో డిపాజిట్ చేస్తారు. నగల అలంకరణ సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు రాష్ట్రంలోని నలుమూలల నుంచి ప్రతి ఏటా భక్తులు వస్తుంటారని దేవదాయశాఖ అధికారులు చెబుతున్నారు. ఇందుకు అవసరమైన బందోబస్తు చర్యలను పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.

విస్తృతంగా వైఎస్సార్ సీపీ ప్రచారం



రేపల్లె పట్టణం 8వవార్డులో ప్రచారం



రేపల్లె మండలం పిరాట్లంకలో ప్రచారం

రేపల్లె రూరల్: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రేపల్లె పట్టణ, మండలంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్ల కాలంలో ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాలను, అభివృద్ధిని వివరించారు. రానున్న ఎన్నికలలో జగనన్నకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా గురువారం రేపల్లె పట్టణం 8, 9,10వ వార్డులలో నాయకులు సింహాచలం, అంజిబాబు, సత్యనారాయణలు, 17వ వార్డులో కౌన్సిలర్ ఆకురాతి గంగమ్మ, రేపల్లె చేనేత సొసైటీ అధ్యక్షుడు పట్టెం శ్రీనివాసరావు, రేపల్లె మండలం తుమ్మల గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు గరికపాటి భానుకోటి, పిరాట్లంక గ్రామంలో వైఎస్సార్ సీపీ రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్యబాబు, చెన్నుపల్లివారి పాలెం గ్రామంలో నాయకులు మొగలిపువ్వు బాబూరావు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ బాపట్ల పార్లమెంటరీ అభ్యర్థి నందిగం సురేష్, రేపల్లె అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్‌లకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

చంద్రబాబుది మోసపూరిత మేనిఫెస్టో

భట్టిప్రోలు, వేమవరంలో వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం



భట్టిప్రోలు ఎన్నికల ప్రచారంలో పార్టీ శ్రేణులు



వేమవరం ప్రచారంలో మైనార్టీ సెల్ ఇన్‌చార్జి ఇమామ్ హుస్సేన్, నాయకులు

భట్టిప్రోలు: రాష్ట్రంలో నవరత్న పథకాలతో నవ శకానికి నాంది పలికిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు మద్దతు తెలిపి గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. భట్టిప్రోలులో పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ..ఎన్నికల్లో కూటమి నాయకులకు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారా రవి కిరణ్మయి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయ భాస్కరి, ఎంపీటీసీ సభ్యులు కొతరపు పద్మావతి, డొక్కు నాగకుమారి, వార్డు సభ్యులు అబ్దుల్ కరీమ్, పెరికల శ్యామ్, వైఎస్సార్ సీపీ నాయకులు, బండారు శ్రీనివాసరావు, కుందేటి రమేష్, మద్దుల గిరిధర్, దారా చెన్నయ్య, తలకొల యలమంద, తిరువీధుల వెంకటేశ్వర్లు, బుల్లబ్బాయి, ఎంఎ రహమాన్, బి.దిలీప్, డి గోపాలరావు, వై.పార్థసారథి, అబ్దుల్లాబేగ్ తదితరులు పాల్గొన్నారు. సూరేపల్లి పంచాయతీ పరిధిలోని వేమవరంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ షేక్ ఇమామ్‌హుస్సేన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సిరాజ్, ఎంఎ రహమాన్, నబీ, షేక్ దబరీ, అబ్దుల్లాబేగ్, షేక్ జానీ, రెహమాన్, ఎస్‌కె కరిముల్లా, దిల్షాద్, ఇమ్రాన్, సుభాని, మౌలాలి, మస్తాన్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి



పల్లెకోనలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ శ్రీనివాసరావు

భట్టిప్రోలు: మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించినట్లు ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు తెలిపారు. గురువారం భట్టిప్రోలు మండలంలో 48 కేంద్రాల్లో గుర్తించిన 6 సమస్యాత్మక కేంద్రాలను ఆయన సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. అదనపు సిబ్బంది ఏర్పాటు గురించి ఉన్నతాధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకుంటునట్లు తెలిపారు. ఇందుకు ఓటర్లు సహకరించాలని కోరారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకునేందుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయోమోనని పరిశీలించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

ఇద్దరు టీడీపీ కార్యకర్తలను అరెస్ట్ చేసిన పోలీసులు



కారులో తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్న సెబ్ అధికారులు

చెరుకుపల్లి: సార్వత్రిక ఎన్నికల ఎన్నికల నేపథ్యంలో మద్యం అక్రమంగా తరలిస్తే అట్టి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని నగరం సెబ్ సీఐ ప్రసాద్ హెచ్చరించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సెబ్ అధికారులు బుధవారం రాత్రి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మండలంలోని నడింపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు మేడిశెట్టి సూరిదేవగౌడ్, మేడిశెట్టి శ్రీలక్ష్మీ గోపిచంద్ తెల్లవారు జామున వాహనంలో తరలిస్తున్న 10 కేసుల మద్యం(480 బాటిల్స్) పట్టుకుని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారి వద్ద నుంచి కారుతో పాటు రెండు సెల్‌ఫోన్‌లు, రూ.28 వేల నగదు సీజ్ చేసి రేపల్లె కోర్టులో గురువారం హాజరు పరచినట్లు సీఐ తెలిపారు. దొరకిన ఈ మద్యం చెరుకుపల్లి మద్యం దుకాణం నుంచి వచ్చినట్టు గుర్తించామన్నారు. ఆ షాపు సూపర్‌వైజర్ చైతన్యపై కూడా శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీల్లో నగరం సెబ్ అధికారులు పాల్గొన్నారు.

ద్రోణి ప్రభావంతో కురుస్తున్న వర్షాలు

భట్టిప్రోలు: ఎండలు, వడగాడ్పులతో అల్లాడుతున్న ప్రజలకు వరుణుడు ఉపశమనాన్ని కల్పించాడు. ద్రోణి ప్రభావంతో వాతావరణం చల్లబడటంతో ప్రజలు సేద తీరుతున్నారు. భట్టిప్రోలులో గత మూడు రోజులుగా ఆకాశం మేఘావృతమై చెదురు మదురుగా వర్షం కురిసింది. వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. తొలకరికి ముందే జల్లులు పడటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వేసవి నుంచి కాస్త జనానికి ఉపశమనం లభించింది.



రేపల్లె పట్టణంలో జోరుగా కురుస్తున్న వర్షం



జలమయమైన సాయిబాబా మందిర రహదారి

జోరువానతో రహదారులు జలమయం

రేపల్లె రూరల్: రేపల్లె పట్టణంలో గురువారం కురిసిన జోరువానతో పలు రహదారులు జలమయమయ్యాయి. ఉదయం 11గంటల వరకు పగటి ఉష్ణోగ్రత అధికంగా ఉండగా ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై వాతావరణం చల్లపడింది. గంటకు పైగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో పట్టణంలోని పలు రహదారులతో పాటు లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు నిలిచింది. పట్టణంలోని నిజాంపట్నం రోడ్డు, ప్రకాశం రోడ్డు, మున్సిపల్ ఆఫీసు రోడ్లపై వర్షపు నీరు నిలవటంతో వాహన చోదకులు, పాదచారులు అసౌకర్యానికి గురయ్యారు. గత రెండు నెలలుగా భానుడి భగభగలతో ఉక్కపోతతో అల్లాడిన ప్రజానీకం వర్షంతో కొంత సేదతీరారు.